# ప్రో. జయశంకర్ తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

## వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం

## వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్

## రాష్ట్ర రైతాంగానికి వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు

తేది: 07.08.2019 (బుధవారం ఉదయం) వరకు

<u>బులెటిన్ నెం . XXX /62/2019</u> <u>తేది: 02.08.2019</u>

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో చాలా చోట్ల ఓ మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 24-31 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 19-25 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి. హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో చాలా చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 26-34 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 21-25 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

**వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు**

- రాబోవు ఐదు రోజులలో వర్షపాత సూచనలున్నందున వర్షాలు కురిసిన తరువాత ఈ క్రింది సూచనలు పాటించాలి.
  - వర్షాధార పంటలలో పైపాటు ఎరువులను వేసుకోవాలి.
  - దక్షిణ తెలంగాణా మండలంలో ఆముదం పంటను విత్తుకోవచ్చును.
  - కంది పంటను వరుసల మధ్య దూరం తగ్గించి అధిక సాంద్రతతో విత్తుకోవాలి.
  - వర్షాధార పంటలలో నిలిచినా వర్షపు నీటిని తీసివేయాలి.
- రైతులు తెలంగాణ సోన (RNR 15048) మరియు ఇతర స్వల్ప కాలిక వరి రకాల విత్తనాన్ని ఆగస్టు 05 వ తేదీలోపు నారుమడి పోసుకోవాలి .
- దోమపోటు ఉధృతి తగ్గించుటకు ప్రతి రెండు మీటర్లకు 20 సెం.మీ. కాలిబాటను వదులుకొని తూర్పు పడమర దిశలలో వరసలను ఉండే విధంగా వరినాట్లు వేసుకోవాలి.
- నీటి కొరత దృష్ట్యా వరి పంటను సాగు చేయకూడదు. తరువాత వర్షపాతం వల్ల నీటి లభ్యత ఏర్పడిన సమయంలో నేరుగా వరి విత్తనం వేసే పద్ధతిలో సాగు చేయాలి.
- ప్రస్తత వాతావరణ పరిస్థితులు ప్రత్తిలో రసం పీల్చే పురుగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, మోనోక్రోటోఫాస్ మందును మరియు నీటిని 1:4 నిష్పత్తిలో కలిపి లేత కాండంపై మెత్తని బ్రష్ తో విత్తిన 30 రోజుల పైరుకు పూయవలెను.
- ప్రస్తత వాతావరణ పరిస్థితులు మొక్కజొన్నలో ఎర్వినియా ఎండు తెగులు ఆశించే అవకాశం ఉన్నది. దీని నివారణకు ఎకరాకు 100 కిలోల వేపపిండి మరియు 10 కిలోల 35% క్లోరిన్ కలిగిన బ్లీచింగ్ పౌడర్ ను కలిపి పొలంలో నేలపై తేమ ఉన్నపుడు మొక్కల మొదళ్ళకు దగ్గరగా వెదజల్లాలి.

**కూరగాయలు**

- కూరగాయ పంటలలో రసం పీల్చే పురుగులు గమనించినట్లైతే, నివారణకు 2 మి.లీ. డైమిథోయేట్ లేదా 1.5 గ్రా. ఎసిఫేట్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- నీటి వసతి గల ప్రాంతాలలో బెండ, చిక్కుడు మరియు తీగజాతి కూరగాయలను విత్తుకోవాలి.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి) & అధిపతి

---

ప్రకటన ప్రధాన శాస్త్రవేత్త, వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్ ఫోన్. నెం 040-24016901

**PROFESSORJAYASHANKARTELANGANASTATEAGRICULTURALUNIVERSITY**

**Agro Climate Research Centre (ACRC),**
**Agricultural Research Institute, Rajendranagar, Hyderabad-30.**
**WEATHER BASED AGRO ADVISORIES FOR THE PERIOD ENDING 07.08.2019 (Till Wednesday morning)**

**BulletinNo.XXX/62/2019** **Dt:02.08.2019**

During last three days moderate to rather heavy rains occurred at many places over different parts of the State. The maximum and minimum temperatures ranged between 24-31°C and 19-24°C respectively. As per the forecast received from Meteorological Centre, Hyderabad, light to moderate rains may occur at many places over different parts of the State during next five days. The maximum and minimum temperatures are likely to range between 26-34°C and 21-25°C respectively.

## WEATHER BASED AGRO-ADVISORIES

- In view of rainfall forecast for the next five days the following measures may be taken up after receipt of rainfall
  - Take up top dressing of fertilizers in rainfed crops
  - Take up sowing of Castor crop in Southern Telangana Zone.
  - Take up sowing of Redgram at closer spacing.
  - Drain out excess water from the fields of rainfed crops.
- Complete the sowing of paddy nurseries of Telangana Sona (RNR 15048) and other short duration rice varieties by 05th August.
- Apply Carbofuran 3 G @ 800 g /200sq.m. (2 Guntas) to rice nurseries one week before pulling nursery.
- Take up transplanting of rice in East West direction with 20 cm alley ways at 2 m interval to minimize the incidence of BPH during crop season.
- In view of shortage of water, don't take up growing of rice nurseries. However, go for direct seeding of rice under puddled conditions after receipt of sufficient rains.
- To prevent sucking pests in cotton, apply Monocrotophos and water in 1:4 ratio with a soft brush on tender part of the stem for 30 days old crop.
- Prevailing weather conditions are congenial for the incidence of Erwinia stalk rot in maize. To control, apply Neemcake @ 100 kg + Bleaching Powder (35% Chlorine) @ 10 kg per acre.

**Vegetables**

- If incidence of sucking pests is noticed. To control, spray Dimethoate @ 2 ml or Acephate @ 1.5 g per litre of water.
- Take-up direct sowing of Gourds, Beans and Bhendi wherever irrigation facility is available.

**Principal Scientist (Agro) & Head**
**Agro Climate Research Centre (ACRC), PJTSAU,**
**Rajendranagar, Hyd-30.**